


# విభారె
తెలుగు దినపత్రిక
VIBHARE TELUGU DAILY




PUBLISHED FROM KURNOOL ఎడిటర్: ఆవుల విజయ భాస్కర రెడ్డి శుక్రవారం 22-12-2023 సంపుటి : 06 సంచిక : 101 పేజీలు : 8 వెల : రూ 3-00

# ట్యాబ్‌లతో ప్రతి విద్యార్థికి ఎంతో మేలు



## వారికి చదువుల అందుబాటులోకి తేవడమే లక్ష్యం
## గతంలో చంద్రబాబు ఇలాంటి పనులు చేయలేదు
## చింతపల్లిలో 8వ తరగతి విద్యార్థులకు పంపిణీ చేసిన జగన్
## చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లపై ఘాటు విమర్శలు

చింతపల్లి,డిసెంబర్21( విభారె) : ట్యాబుల పంపిణీతో ప్రతి విద్యార్థికి రూ. 33 వేల లబ్ధి కలుగుతుందని ఏపీ సీఎం జగన్ అన్నారు. ఓ మంచి పనిని చేపట్టామని అన్నారు. గతంలో చంద్రబాబు ఇలాంటి మంచి పనులు ఎందుకు చేయడం లేదన్నారు. విజయనగరం జిల్లా చింతపల్లిలో తన పుట్టిన రోజు సందర్భంగా విద్యార్థులకు ట్యాబ్‌లను పంపిణీ చేసే కార్యక్రమాన్నిజగన్ ప్రారంభిం చారు. నాడు- నేడుతో స్కూళ్ల రూపురేఖలను మార్చామన్నారు. 10 రోజుల పాటు విద్యార్థులకు ట్యాబుల పంపిణీ కొనసాగుతుం దని ప్రకటించారు. పేదరికం సంకెళు తెంచేందుకు ప్రయత్నాలు చేస్తున్నామని.. విద్యారంగంలో విప్లవాత్మక మైన మార్పులకు శ్రీకారం చుట్టామని సీఎం జగన్ తెలిపారు. విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేస్తూంటే.. వద్దంటున్నారని విపక్షాలపై మండిపడ్డారు. పేద విద్యార్థు లపై విషం కక్కొద్దని చెబుతున్నా నన్నారు. పేద పిల్లలకు మంచి చేస్తుంటే ఏడుస్తున్నారని ఆరోపించారు.గన్ దుబారాగా ఖర్చు పెడుతున్నారని అంటున్నా రు.. ఖర్చు పెడుతున్న ప్రతి రూపాయి భవిష్యత్ కోసమేన న్నారు. మంచి చేస్తున్న నాపై ఎలాంటి బురద వేస్తున్నారో చూస్తు న్నాం.. చంద్రబాబు, దత్తపు త్రుడు దిగజారి మాట్లాడుతున్నారని ఆరోపిం చారు. విద్యార్థులకు ట్యాబులు ఇస్తే చెడిపోతున్నారట.. ఏవేవో వీడియో లు చూస్తున్నారట, గేమ్స్ ఆడుతు న్నారట.. నాపై పని గట్టు కుని విమర్శ లు చేస్తున్నారని విమర్శించారు. పిల్లలకు ఇవ్వగలి గిన ఆస్తి ఏదైనా ఉందంటే అది చదువే.. మన పిల్లలు దేశంలోనే అత్యుత్తమంగా ఉండాలి.. గత పాలనలో స్కూళ్లు ఎలా ఎన్నా యి.. ఇప్పుడెలా ఉన్నాయి.. అని ప్రశ్నించారు. తొలిసారిగా ప్రైవేట్ స్కూల్స్ తో ప్రభుత్వ స్కూల్స్ తో పోటీ పడే పరిస్థితి వచ్చింద న్నారు. తనపై విమర్శలు చేస్తున్న విపక్షాలపై మండిపడ్డారు. గత ప్రభుత్వం కన్నా అప్పులు తక్కువే చేశానని.. కానీ పది లక్షల కోట్లు అప్పులు చేసినట్లు గా ప్రచారం చేస్తున్నారని.. టీడీపీ నేతలతో పాటు మీడియాపైనా విమర్శలు గుప్పించారు. రెండున్నర లక్షల కోట్లు అక్క, చె÷-లలెమ్మల ఖాతాలో వేశానని చెప్పుకొచ్చారు. ఇవన్నీగత ప్రభుత్వం ఎందుకు చేయలేదన్నారు. తన మేనిఫెస్టోలో



99.5 శాతం పథకాలు అమలు చేశానని ప్రకటించారు. టీడీపీ నేతలు బోలెడన్ని హామీ?లు ఇస్తారని.. ణలు చేయరన్నారు. జాబు రావాలంటే బాబు రావాలని అన్నారు.. నిరుద్యోగ భృతి అంటూ నిరుద్యోగులను చంద్రబాబు మోసం చేశారు.. ఇసుక నుంచి మద్యం వరకు అన్నీ స్కాములే.. రాబోయే రోజుల్లో ఇంకా బురద చల్లుతారు.. మంచి చేసే . రాబోయే రోజుల్లో ఇంకా బురద చల్లుతారని వాటిని నమ్మవద్దని కోరారు. సీఎం జగన్ తన ప్రసంగం లో ప్రతి పదానికి ముందు మీ బిడ్డ మీ బిడ్డ అని ప్రసంగిస్తు_న్నారు. పిల్లల ట్యాబ్‌ల పంపిణీ కార్యాక్రమం కావడంతో స్కూళ్ల నుంచి విద్యా ర్థుల్ని తీసుకు వచ్చారు. మీ బిడ్డ మీ బిడ్డ అని రాజకీయ ప్రసంగాలు చేయడంపై విపక్ష పార్టీలు విమర్శలు చేస్తున్నాయని మండిపడ్డారు.

# 'అభివృద్ధి పథంలో టేకాఫ్ దిశగా భారత్': పీఎం నరేంద్ర మోడీ..

న్యూఢిల్లీ: భారతదేశం ప్రస్తుతం అభివృద్ధి పథంలో టేకాఫ్ దిశగా దూసుకపోతోందని, దీనిని మరింత వేగవంతం చేయాలని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. ఈ నెలలో నిర్వహించిన ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో మూడింట్లో బీజేపీ ఘనవిజయం సాధించి, మరోసారి అదికారన్ని చేపట్టిన సందర్భంలో ఫైనాన్షియల్ టైమ్స్ ఓ ఇంటర్వ్యూ చేసింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రధాని పై విధంగా చెప్పుకొచ్చారు. భారతదేశ ఆర్థిక వ్యవస్థను, ప్రపంచవ్యాప్తంగా దేశ గౌరవాన్ని పెంపొందించామని, ఈ క్రమంలో మిలియన్ల ప్రజల జీవితాలను మెరుగుపడ్డాయని, అందుకే మూడు రాష్ట్రాల్లో అద్యధిక మెజారిటీ వచ్చిందని ఆయన అన్నారు."మాపై విమర్శకులు చేసే వారికి ఐదు రాష్ట్రాల ఎన్నికలే ఓ



చెంపపెట్టు అని, వారి అభిప్రాయాలు, వాటిని వ్యక్తీకరించే స్వేచ్ఛకు వారు అర్హులు. అయితే ఈ వాదనలు భారతీయ ప్రజల తెలివితేటలను అవమానించడమే కాకుండా వైవిధ్యం, ప్రజాస్వామ్యం వంటి విలువలపై వారి లోతైన నిబద్ధతను తక్కువగా అంచనా వేసేలే చేస్తున్నాయని' ప్రధాని తెలిపారు. "రాజ్యాంగాన్ని సవరించడం గురించి వచ్చే ఎలాంచి చర్చ అయిన అర్థరహితమే" అని ప్రధాని మోడీ ఉద్ఘాటించారు. అలాగే, మా ప్రభుత్వం చేపట్టిన ఎన్నో కార్యక్రమాలు రాజ్యాంగాన్ని సవరించకుండానే చేశామంటూ" విమర్శకులకు సూటిగా ప్రశ్నించారు.భారతదేశ విదేశాంగ విధానాలపై మాట్లాడుతూ..మిక్స్-అండ్-మ్యాచ్ విధానాలను అనుసరిస్తోందని అన్నారు. దీంతో ప్రస్తుతం భారత్ "స్వీట్ స్పాట్"గా మారిందంటూ తెలిపారు.

# కొత్త పార్టీ తరహాలో చంద్రబాబు హామీలు: సజ్జల

తాడేపల్లి: జనసేన అధినేత పవన్ కల్యాణ్ రాకపోతే తమ మీటింగ్‌కి జనం రారనుకునే స్థితికి చంద్రబాబు వెళ్లారని అన్నారు ప్రభుత్వ ప్రధాన సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి.మనుషులంటే ప్రేమ, వారి కష్టాలపై సానుభూతి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే సాధ్యమని కామెంట్స్ చేశారు.కాగా, సజ్జల గురువారం మీడియాతో మాట్లాడుతూ..'సీఎం జగన్ అహంకారి అయితే ప్రజల మనసులో ఎలా ఉంటారు?. అందుకే ఈ నాలుగున్నరేళ్లుగా సీఎం జగన్ సంక్షేమం చేయగలిగారు. చంద్రబాబు పాలనలో ఏం చేశారో చెప్పాలి?. దానికి అహంకారం అనే పేరు టీడీపీ వారు ఎలా పెడతారు?. చంద్రబాబు హామీలను ప్రజలు నమ్మే పరిస్థితి లేరు. 2014-19 మధ్య చంద్రబాబు తెచ్చిన స్కీములు ఉన్నాయా?. చంద్రబాబు, పవన్ మధ్య కమ్యూనికేషన్ గ్యాప్ అప్పుడు ఎందుకు వచ్చింది?. ఇప్పుడు ఎందుకు మళ్లీ కలిశారో ప్రజలకు చెప్పాలి. వారి మధ్య తెరవెనుక జరిగిన ఒప్పందాలను ప్రజలకు వివరించాలి.చంద్రబాబు కొత్తపార్టీ తరహాలో ఇప్పుడు హామీలు ఇస్తున్నారు. జన్మభూమి కమిటీ పేరు వినగానే జనానికి భయం పుడుతుంది. రామోజీ, రాధాకృష్ణ వంటి వారు మాత్రమే త్వరగా చంద్రబాబు అధికారంలోకి రావాలనుకుంటున్నారు. వస్తే మళ్లీ దోపిడీకి తెగపడవచ్చన్నది వారి ప్లాన్. కానీ, సాధారణ ప్రజలు ఎవరూ సీఎం జగన్‌ను మార్చాలని అనుకోవడం లేదు. చంద్రబాబుకు దీర్ఘకాలిక మద్దతు అని పవన్ అంటున్నారు. మరి సొంతంగా పార్టీ పెట్టుకోవడం ఎందుకు?. పవన్ వెనుక ఉన్న వారు చంద్రబాబుని సీఎం చేయాలని ఎందుకు అనుకుంటారు?.పవన్, చంద్రబాబుకు ఏపీలో అడ్రస్ లేదు. వారికి సపోర్టు చేసే మీడియా అధినేతలు కూడా వేరే రాష్ట్రంలో కూర్చుని రాళ్లు వేస్తున్నారు. మా హయాంలో



సచివాలయాల ఉద్యో గాలు, మెడికల్ డిపార్ట్‌మెంట్‌లో ఇచ్చినవి ఉ ద్యోగాలుకావా?.ఆరున్నర లక్షలకు పైగాఉద్యోగాలు ఇచ్చినవి కనపడం లేదా?. చంద్రబాబు హయాంలో 30వేల కంటే ఉద్యోగాలు ఇచ్చారా?. కొత్త ప్రాజెక్ట్‌లు పెద్ద ఎత్తున వస్తేంటే కనపడటం లేదా?. చంద్రబాబు హయాంలో ఏం జరిగాయో చెప్పమంటే ఎందుకు చెప్పడం లేదు?. అధికారం హక్కు అని ఇంకా చంద్ర బాబు అనుకుంటున్నారు.టీడీపీని లాక్కు న్నారు, పవన్‌కి ఎదురు డబ్బు ఇచ్చి తెచ్చుకున్నారు. అది తప్ప ప్రజలకు ఏం చేశారో చెప్పలేరు. మా పార్టీ నుంచి ఎవరూ పక్కకు వెళ్లే అవకాశం లేదు.టీడీపీ,జనసేన మధ్యే సరిగా పొంతనలేదు. ఇక బీజేపీని కలపా లని ఎందుకు అనుకుంటారు?' అని అన్నారు.

# 8 వ తరగతి విద్యార్థులకు మొదటి విడతలో 4930 బైజూస్ ట్యాబ్‌లు

## జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి డిసెంబర్ 21 - జిల్లాలో ఈ విద్యా సంవత్సరం ప్రభుత్వ యాజమాన్య పాఠశాలల్లో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా ట్యాబ్‌లు పంపిణీ చేస్తోందని జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ పేర్కొన్నారు .గురువారం అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి బహిరంగ సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి 8వ తరగతి విద్యార్థులకు ఉచిత ట్యాబ్‌లు పంపిణీ లాంఛనంగా ప్రారంభించే కార్యక్రమాన్ని కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్, మైనారిటీ సంక్షేమ అభివృద్ధి ప్రభుత్వ సలహాదారు హాబీబుల్లా, జిల్లా విద్యాశాఖ అధికారి సుధాకర్ రెడ్డి తదితరులు వీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ 2023-2024 విద్యా సంవత్సరంలో అన్ని ప్రభుత్వ యాజమాన్య పాఠశాలల్లో 18,554 మంది విద్యార్థులు ఎనిమిదవ తరగతి చదువుచున్నారని, మొదటి విడతలో 4930 మంది విద్యార్థులకు బైజూస్ ట్యాబ్‌లను పంపిణీ చేస్తున్నట్టు తెలిపారు. దాదాపు రూ.17,500కు పైగా మార్కెట్ విలువ గల ట్యాబ్, రూ.15,500 విలువ గల బైజూస్ కంటెంట్ తో కలిపి ప్రతి 8వ తరగతి విద్యార్థికి



ప్రభుత్వం పంపిణీ చేస్తోందన్నారు. 8వ తరగతితో పాటు 9,10 తరగతుల బైజూస్ కంటెంట్ లోడ్ చేసి ట్యాబ్ లు అందిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. విద్యార్థులు సాకేతిక పరిజ్ఞాన్ని పెంచుకుని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం ఉచితంగా ట్యాబ్‌ల పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిందన్నారు.అనంతరం అతిథులు 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. ఉప విద్యాశాఖాధికారి మహబూబ్ బేగ్, సమగ్ర శిక్ష కార్యాలయ కోఆర్డినేటర్ లలిత, విద్యాశాఖ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# యువగళం విజయవంతం



## లోకేశ్‌ను అభినందించిన చంద్రబాబు

అమరావతి,డిసెంబర్21 : యువ గళం పాదయాత్రను దిగ్విజయంగా నిర్వహించిన టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్‌ను ఆ పార్టీ అధినేత చంద్రబాబు ట్విటర్ వేదికగా అభినందించారు. బుధవారం నిర్వహించిన యువగళం - నవశకం సభను పరిశీలిస్తే ఏపీ ప్రజలు మార్పు కోరుకుంటున్నారని స్పష్టంగా తెలుస్తోందన్నారు. ప్రజా సమస్యలపై చేస్తున్న పోరాటానికి మద్దతు పలికిన జనసేన అధినేతకు చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర పునర్వైభవాన్ని ప్రజలు కోరుకుంటున్నారని తెలిసిపోతోం దన్నారు. టీడీపీ, జనసేన పొత్తుపై ప్రజలు సంపూర్ణ విశ్వాసంతో ఉన్నారని తేలిపోయిందని చంద్రబాబు పేర్కొన్నారు. ప్రజల ఆకాంక్షలు మేరకు రాష్ట్ర పునర్నిమాణానికి రెండు పక్షాలూ కట్టుబడి ఉంటాయని చంద్రబాబు తెలిపారు. యువగళం - నవశకం బహిరంగ సభలో పాల్గొన్న వారందరికీ ప్రత్యేకంగా చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో మార్పు కోసం ప్రజలు నిర్ణయం తీసుకున్నారని పేర్కొన్నారు.

# ఏపీలో పెన్షన్ మూడు వేలకు పెంపు..

_విజయవాడ: ఏపీ ప్రభుత్వం పెన్షన్‌దారులకు గుడ్‌న్యూస్ చెప్పింది. రాష్ట్రంలో పెన్షన్ మొత్తాన్ని రూ.3000లకు పెంచుతూ ప్రభుత్వం తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది.ఏపీలో పెన్షన్‌దారులకు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం శుభవార్త అందించింది. వైఎస్సార్ పెన్షన?? కానుకను రూ.3వేలకు పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు గురువారం ఇందుకు సంబంధించి ఉత్తర్వులు జారీ చేసింది. ఇక, జనవరి ఒకటో తేదీ నుంచి రూ.3వేల పెన్షన్ అమలులోకి రానుంది. కాగా, ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన హామీని వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అమలుచేస్తున్నది.

# సంపాదకీయం

శుక్రవారం 22-12-2023

## కరోనా మళ్లీ డేంజర్ బెల్స్

కరోనా మళ్లీ డేంజర్ బెల్స్ మోగిస్తున్నది. గత 24 గంటల్లో దేశంలో రికార్డు స్థాయిలో 614 కొత్త కరోనా కేసులు నమోదయ్యాయి. ఈ ఏడాది మే 21 తర్వాత ఇంత అధిక స్థాయిలో కరోనా కేసులు నమోదు కావడం ఇదే ప్రథమం. దీంతో దేశంలో క్రియాశీల కేసుల సంఖ్య 2,311కు చేరినట్టు కేంద్ర ఆరోగ్య శాఖ పేర్కొంది. కొవిడ్-19 ఉప రకం జేఎన్.1కు సంబంధించి మూడు రాష్ట్రాల్లో 21 కేసులు నమోదయ్యాయి. గోవాలో 19, మహారాష్ట్ర, కేరళలో ఒక్కొక్క కేసు నమోదయ్యాయి. ఈ ఉప వేరియంట్ వ్యాప్తికి గల కారణాలపై పరిశోధనలు జరుగుతున్నాయి. గత 24 గంటల వ్యవధిలో కరోనా కారణంగా కేరళలో మూడు మరణాలు నమోదయ్యాయి. దేశంలో కొవిడ్ కేసులు పెరుగుతున్న క్రమంలో ప్రజలంతా మళ్లీ అప్రమత్తంగా ఉండాలని కేంద్రం హెచ్చరిస్తోంది. కేంద్రం సూచనలతో రాష్ట్రాలు కూడా అప్రమత్తం అయ్యాయి. కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి మన్సూఖ్ మాండవీయ ఇప్పటికే ఉన్నత స్థాయి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. కరోనా పూర్తిగా నాశనం కాలేదని,ఇటీవల కాలంలో కొత్త వేరియంట్ వెలుగు చూస్తున్నందున రాష్ట్ర ప్రభుత్వాలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ముఖ్యంగా కేరళ, మహారాష్ట్ర, జార్ఖండ్, కర్ణాటక రాష్ట్రాల్లో పాజిటివిటీ రేటు పెరిగిందని చెప్పారు. కరోనా వ్యాధి సన్నద్ధత, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అందుబాటులో ఉన్న సౌకర్యాలు తదితర అంశాలను ఆయన వివిధ రాష్ట్రాలతో చర్చించారు. కేసుల పట్ల ఆందోళన చెందా ల్సిన అవసరం లేకపోయినా అప్రమత్తత అవసరమని కేంద్రం తెలిపింది. కేసులపై నిఘా పెంచాలని, అప్ర మత్తంగా ఉండాలని, అవసరమైన మందులను తగిన స్థాయిలో నిల్వ ఉంచాలని, ఆక్సిజన్, కాన్సంట్రేటర్లు, వెంటిలేటర్లు, వ్యాక్సిన్లు సిద్ధంగా ఉంచుకోవాలని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు సూచించారు. పనితీరును పరిశీలించేందుకు కేంద్ర, రాష్ట్ర స్థాయిలో ప్రతి మూడు నెలలకోసారి ఆసుపత్రులలో సన్నద్ధత పై మాక్‌డ్రిల్ నిర్వహించాలని ఆదేశించారు. అలాగే టెస్టుల సంఖ్యను పెంచాలని, తాజా కేసులు, టెస్టులు, పాజిటివిటీకి సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు కేంద్రంతో పంచుకోవాలని కేంద్ర మంత్రి మాండవీయ కోరారు. నిజానికి గతేడాది చైనాలో జీరో కొవిడ్‌పాలసీ ఎత్తేశాక వైరస్ కేసులు రోజురోజుకూ పెరిగాయి. మరణాలూ పెద్ద సంఖ్యలోనే నమోదవుతున్నా.. ప్రభుత్వం అధికారికంగా వెల్లడించడంలేదు. మరణాలను పట్టించుకోవడం లేదు. అలాగే మరణాలను ప్రపంచానికి తెలియనివ్వ లేదు. చైనా సహా పలు దేశాల్లో కొవిడ్ ఉధృతి పెరుగుతున్న నేపథ్యంలో ఆనాటినుంచే భారత్ అప్రమత్తమైంది. మరోవైపు కరోనా పూర్తిగా అంతం కాలేదని కొత్త వేరియంట్‌లు వస్తున్నాయని గతంలోనే ప్రపంచ ఆరోగ్య సంస్థ హెచ్చరిక చేసింది. అప్రమత్తంగా ఉండాలని కేంద్ర ఆరోగ్యసంస్థ కూడా హెచ్చరించింది. కరోనాతో జాగ్రత్తగా ఉండాల్సిందేనని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలియచేసింది. రాబోయే రోజుల్లో కరోనా వ్యాప్తి ప్రమాదకరంగా పెరుగుతుందని నిపుణులు హెచ్చరిస్తూ వచ్చారు. చైనా కేంద్రంగా కరోనా కేసులు పెరుగుతున్నందున ప్రపంచానికీ ముప్పు తప్పదని నిపుణులు ఆందోళన వ్యక్తం చేసారు. ఇప్పుడు అదే నిజం అయ్యింది. కొత్తగా కేసులు వెలుగు చూస్తున్నాయి. మరోవైపు తెలంగాణలో కరోనా మళ్లీ కలకలం రేపుతోంది. ఇప్పటివరకూ 14 పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. బుధవారం ఒక్కరోజే 6 కొత్త కేసులు వెలుగుచూశాయి. కరోనా కొత్త సబ్ వేరియంట్ జేఎన్ 1కేసులు తెలంగాణలోనే కాకుండా దేశవ్యాప్తంగా వేగంగా పెరుగుతున్నాయి. ఈ క్రమంలో కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. రాష్ట్రాలకు అలర్ట్ జారీ చేసింది. దీంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, మాస్క్ ధరించాలని అధికారులు సూచిస్తున్నారు. తెలంగాణలో ప్రస్తుతం 14 మంది కొవిడ్ బారిన పడి ఐసోలేషన్ లో ఉన్నారు. కాగా, కొత్తగా నమోదైన కేసులన్నీ కూడా హైదరాబాద్‌లోనే నమోదయ్యాయి. దీంతో వైద్య ఆరోగ్య శాఖ అప్రమత్తమైంది. ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, మాస్కులు ధరించాలని సూచిస్తున్నారు. వైద్య ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులు, సిబ్బందితో మంత్రి దామోదర రాజనర్సింహ ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. జిల్లా దవాఖానలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, బస్తీ దవాఖానలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో కొవిడ్ చికిత్స పరికరాలు, ఔషధాలు సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. ఎక్కడైనా కొరత ఉంటే సమకూర్చుకోవాలని నిర్దేశించారు. మాక్ డ్రిల్ వెంటనే పూర్తి చేయాలని, దవాఖానల సన్నద్ధతకు సంబంధించిన వివరాలను కేంద్రానికి పంపాలని చెప్పారు. ఇన్ ఫ్లూయెంజా మాదిరిగా శ్వాసకోశ వ్యాధులతో బాధ పడుతున్న వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. దవాఖానలు, జిల్లా స్థాయిలో విభాగాధిపతులు జీనోమ్ సీక్వెన్సింగ్ కోసం విధిగా నమూనా లను ఉప్పల్ లోని సెంటర్ ఫర్ డీఎన్ఏ ఫింగర్ ప్రింట్స్ అండ్ డయాగ్నోస్టిక్స్‌కు పంపాలని వెల్లడించారు. రాష్ట్రంలో కరోనా పరిస్థితులపై శనివారం ఆయన మరోసారి అధికారులతో సమీక్ష నిర్వహించనున్నారు. ఇప్పటివరకూ మరణాలు నమోదు కాలేదని, ఒకరు కోలుకొని డిశ్చార్జ్ అయినట్లు అధికారులు తెలిపారు. దేశంలోని కరోనా కొత్త వేరియంట్ జేఎన్ 1 కేసులు ఇప్పటివరకూ 21 వెలుగు చూసినట్లు నీతి ఆయోగ్ సభ్యుడు వీకే పాల్ వెల్లడించారు. ఒక్క గోవాలోనే 14 మంది దీని బారిన పడినట్లు చెప్పారు. మహారాష్ట్ర, కేరళలోనూ కేసులు నమోదయ్యాయని పేర్కొన్నారు. కేసులు పెరుగుతుండడంపై కేంద్రం అప్రమత్త మైంది. కొత్త వేరియంట్ ను ఎదుర్కొనేందుకుసిద్ధంగా ఉన్నామని, వైరస్ నియంత్రణకు కేంద్రం, రాష్ట్రాల మధ్య సమన్వయం సజావుగా సాగాలని ఆయన ఆకాంక్షించారు. ఆస్పత్రుల్లో 3 నెలలకోసారి మాక్ డ్రిల్ నిర్వహించాలని సూచించారు. కొవిడ్ పూర్తిగా ముగిసిపోలేదని, వైరస్ కట్టడికి కేంద్రం పూర్తిగా రాష్ట్రాలకు సహకరిస్తుందని స్పష్టం చేశారు. ఈ క్రమంలో ప్రజలు మరోమారు మాస్కులు దరించి నిత్యం అలవాటుగా మార్చుకోవాలి.

# పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే సీఎం జగనన్న లక్ష్యం

## ఆళ్లగడ్డలో ఘనంగా సిఎం జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు..





అర్బన్ హెల్త్ సెంటర్ ను ప్రారంభిస్తున్న దృశ్యం

ఆళ్లగడ్డ ప్రతినిధి డిసెంబర్ 21 విభారె న్యూస్ :- ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే ముఖ్యమంత్రి వైయస్ జగన్ లక్ష్యం అని రాష్ట్ర జల వనరుల శాఖ సలహా దారులు గంగుల ప్రభాకర్ రెడ్డి, పార్లమెంట్ సభ్యులు పోచ బ్రహ్మానంద రెడ్డి, శాసనసభ్యులు గంగుల బిజేంద్ర రెడ్డి లు అన్నారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా ఆయన ఆశయం ప్రకారం పేదప్రజలకు నాణ్యమైన విద్యా,వైద్యం అందించడంలో భాగంగా కోవెలకుంట్ల రోడ్డులో 80 లక్షల రూపాయలతో నిర్మించిన అర్బన్ హెల్త్ సెంటర్ ను రాష్ట్ర జల వనరుల శాఖ సలహాదారులు గంగుల ప్రభాకర్ రెడ్డి, ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్యే గంగుల నాని లు కలిసి ప్రారంభించారు. అనంతరం ఆళ్లగడ్డ పట్టణంలో నిర్మించిన నూతన ప్రభుత్వ ఆసుపత్రికి 25లక్షల రూపాయలతో నిర్మించిన ప్రహరీ గోడను,సిమెంట్ రోడ్డును, కోటకందుకూరు ఏపీ మోడల్ స్కూల్లో విద్యార్ధిని,విద్యార్థులకు ఉచిత ట్యాబ్ లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఎంవి నగర్లో చింతకుంట్ల ప్రజల సౌకర్యార్థం అర్బన్ హెల్త్ సెంటర్ ప్రారంభించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ నాడు నేడు కింద పాఠశాలలు వైద్యశాలలను ఆధునికరిస్తున్నారన్నారు. అందులో భాగంగానే ఆళ్లగడ్డ ప్రభుత్వ వైద్యశాల నూతనంగా నిర్మించడం జరిగింది అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని పడకండ్ల గ్రామానికి కూడా ఒక అర్బన్ హెల్ప్ సెంటర్ మంజూరు అయిందని పనులు ప్రారంభమౌతాయన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ రామతీర్థం పుట్టాలమ్మ ఆలయ కమిటీ చైర్మన్ గంగుల మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ డాక్టర్ రామలింగారెడ్డి, నంద్యాల పాలు డైరీ చైర్మన్ ఎస్వీ జగన్ మోహన్ రెడ్డి, సబ్ రిజిస్ట్రార్ అబ్దుల్ సత్తార్, ఎంపీడీవో మహబూబ్ ఖాన్, మున్సిపాలిటీ కమిషనర్ రమేష్ బాబు, మార్కెట్ యార్డ్ చైర్మన్ గంధం రాఘవరెడ్డి, మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ నరసింహారెడ్డి, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ నాయబ్ రసూల్, సింగం వెంకటేశ్వర్ రెడ్డి, గంగుల రామిరెడ్డి, ఎన్జీవో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వంగాల దస్తగిరి రెడ్డి, ప్రభుత్వ వైద్యశాల సూపరిటెంట్ డాక్టర్ సుజాత, వైద్యుల బృందం తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు నల్గొండ సెంటర్ వద్ద ఉన్న దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

# హలో ఏపీ బై బై వైసిపి యువగళం - నవశకం విజయవంతం... సుబ్బారెడ్డి



విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి :- డిసెంబర్ 21 యువగళం నవశకం వేడుకకు 5 లక్షల మందికి పైగా జనసందోహం హాజరై కార్యక్రమం గ్రాండ్ సక్సెస్ అయింది. టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు , జనసేన అధినేత పవన్ కల్యాణ్, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శినారా లోకేష్, టీడీపీ ఎమ్మెల్యే,పొలిట్ బ్యూరో సభ్యుడు నందమూరి బాలకృష్ణలను ఒకే వేదిక పై చూసిన తర్వాత వైఎస్సార్సీపీ లో ఓటమి భయం మొదలైంది అని అన్నారు. యువగళం పాదయాత్ర ముగింపు కాదు , ఇది ఒక నూతన నవశకంప్రారంభాన్ని సూచిస్తుందిని, సీఎం జగన్ మోహన్ రెడ్డి తాడేపల్లి రాజభవనం తలుపులుబద్దలు కొట్టేవరకు సాగే యుద్ధం ఇది అని అన్నారు.తెదేపా అధినేత చంద్రబాబు నాయుడు చెప్పినట్లుగా టీడీపీ, జనసేన పొత్తు చారిత్రాత్మకం , ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ కు ఇది చాలా అవసరం. టీడీపీ ఉ జనసేన పొత్తు రెండుపార్టీల వ్యక్తిగత ప్రయోజనాల కోసం ఏర్పాటు చేసుకుంది కాదు ఈ పొత్తు 5 కోట్ల ఆంధ్రుల భవిష్యత్తుకోసం ఏర్పాటు చేసుకుంది. టీడీపీ , జనసేన పొత్తు పెట్టుకున్న రోజే వై.ఎస్.ఆర్.సీ.పీ కి ఓటమి ఖాయమైందని అన్నారు. జగన్ రెడ్డి అక్రమాలకు , అవినీతికి వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్తంగాప్రజలందరూ ముందుకు వస్తే ఈ వైకాపా అరాచక ప్రభుత్వం మూడు నెలల్లో కూలిపోతుంది. చంద్రబాబు నాయుడు విజనరీ , జగన్ రెడ్డి ప్రిజనరీ. ఇది జగన్ రెడ్డి అహంకారానికి , ఆంధ్రప్రజల ఆత్మగౌరవానికి మధ్య జరుగుతున్న యుద్ధమని అన్నారు. 2024లో వైస్సార్సీపీ తిరిగి ఎన్నికైతే, ప్రజలు తమ ఇళ్లలో కూడా సురక్షితంగా ఉండలేని స్థాయికి నేరాల రేటు పెరుగుతాయని,వైస్సార్సీపీ అధికారంలో కొనసాగితే , ఆంధ్రప్రదేశ్ సహజ వనరులనిరంతర దోపిడీ కొనసాగుతునే ఉంటుందని అన్నారు.సిబిఐ -ఈడీ కేసుల్లో పూర్తిగా అవినీతి కేసుల్లో కూరుకుపోయినజగన్ లాంటి సైకో సీయం ఆంధ్రప్రదేశ్‌కి అవసరం లేదని ప్రజలు విజ్ఞతతో ఆలోచించాలి . రాష్ట్రానికి అభివృద్ధి, సంపద సృష్టి లోపేరొందిన చంద్రబాబు నాయుడు లాంటి విజన్ ఉన్ననాయకుడు కావాలి . రాష్ట్రమంతా ఇప్పుడు గట్టిగా హలో ఏపీ , బై బై వైఎస్సార్సీపీ అనాలని అన్నారు.

## వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో



విభారె న్యూస్ డిసెంబర్ 21 కోడుమూరు..కర్నూలు జిల్లా కోడుమూరు అసెంబ్లీ కో కన్వీనర్ వేల్పులగోపాల్ మాట్లాడుతూ భారత్ సంకల్ప యాత్ర దేశవ్యాప్తంగా జరుగుతున్నటువంటి కార్యక్రమం మన రాష్ట్రంలో కర్నూలు జిల్లా కోడుమూరు మండలలో మన భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రవేశపెట్టిన పథకాలను ప్రతి ఒక్క గ్రామానికి ప్రజలకు తెలియజేయాలని వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమంలో అధికారులు ఎండిఓ చంద్రశేఖర్ ప్రజా ప్రతినిధులు సర్పంచులు క్రిష్ణపురం ముడుమలగుర్తి గ్రామాలలో ఏర్పాటు చేసి మన గ్రామాలకు వస్తున్న సందర్భంగా గ్రామ ప్రజలందరూ వీటిని సద్వినియోగం చేసుకొని అధికారుల సమక్షంలో మీకు పరిష్కరించే దిశగా మన భారత ప్రధాని నరేంద్రమోడీ ఇస్తున్నటువంటి పథకాలను అధికారులను అడుగుతూ వారు విని వెంటనే స్పందించడం జరుగుతున్నది కనుక గ్రామాలలో ఉన్నటువంటి ప్రజలందరూ వీటిని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరుతున్నాముఈకార్యక్రమంలో రాంబాబు రాజేష్ తదితర నాయకులు పాల్గన్నారు.

## శాస్త్రీయ విజ్ఞానంతో దేశాభివృద్ధి సాధ్యం. మండల స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్





విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి :- డిసెంబర్ 21 జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండల స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ జిల్లా జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో స్థానిక శ్రీ సుధా పాఠశాలలో జిల్లా జన విజ్ఞాన వేదిక ప్రధాన కార్యదర్శి శ్రీ బి మాణిక్యం శెట్టి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డోన్ డిఎస్పి శ్రీ వై శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ శాస్త్రీయ విజ్ఞానంతోనే దేశాభివృద్ధి జరుగుతుందని పాఠశాల స్థాయిలోని విద్యార్థులందరూ శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలని మూఢనమ్మకాలు మూఢవిశ్వాసాలను విడనాడాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డి.ఎస్.పి వై శ్రీనివాస రెడ్డి, మరియు మండల విద్యాధికారి ఏ ప్రభాకర్, శ్రీ సుధా పాఠశాల కరస్పాండెంట్ సుదర్శన్ ,వేణుగోపాల్, ప్రధానోపాధ్యాయులు రామ నర్సప్ప, సురేష్ బాబు, చేతుల మీదుగా ప్రశ్నాపత్రాలను ఆవిష్కరించడమైనది. యుటిఎఫ్ రాష్ట్ర అడిట్ కమిటీ సభ్యులు ఎంవి సుబ్బారెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతమున్న పోటీ ప్రపంచంలో నెగ్గుకు రావాలంటే విద్యార్థులలో పోటీ తత్వము పెరగాలని అందుకు విద్యార్థులు తమ నైపుణ్యాలను పెంచుకోవాలని పిలుపునిచ్చారు. పాల్గొన్న విద్యార్థులకు ప్రథమ, ద్వితీయం, తృతీయం బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమానికి జన విజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి జి రామమూర్తి, యుటిఎఫ్ మాజీ గౌరవ అధ్యక్షులు ఎన్ఎస్ బాబు, యుటిఎఫ్ నాయకులు నాయక్ , యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి బివై సుబ్బరాయుడు, కార్యదర్శి ఎస్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



## నారాయణ హై స్కూల్ ను సీజ్ చేయాలి...



విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి :- డిసెంబర్ 21 డోన్ లోని నారాయణ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో గతంలో సీజ్ చేసిన పుస్తకాలపై ఎటువంటి చర్య తీసుకోలేదని ఇప్పటికైనా అధికారులు స్పందించి తక్షణమే నారాయణ స్కూల్ యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేసి స్కూలు సీజ్ చేయాలని ఎన్ ఎస్ యు ఐ జిల్లా నాయకులు తెలుగు విజయ్ కుమార్ ఎన్ ఎస్ యు ఐ నియోజకవర్గ నాయకులు సునీల్ కుమార్ తాసిల్దార్ విద్యాసాగర్ కి వినతి పత్రం అందజేశారుఅనంతరం వారు మాట్లాడుతు డోన్ లోని ఉన్నటువంటి నారాయణ కార్పొరేట్ స్కూల్ విద్యార్థుల తల్లిదండ్రులను మభ్యపెడుతూ వారితో వేలకు వేలు రూపాయలు వసూలు చేస్తూ ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కుతూ వ్యవహరిస్తున్న నారాయణ స్కూల్ పై ఎటువంటి చర్య తీసుకుపోవడం చాలా ఆశ్చర్యంగా ఉందని వారిపట్ల అధికారులకు అంత ప్రేమ ఎందుకో అర్థం కావడం లేదని వారు ఆశ్చర్య వ్యక్తం చేశారు.. ఇప్పటికైనా అధికారులు ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి నడుపుతున్నటువంటి నారాయణ ఇంగ్లీష్ మీడియం కార్పొరేట్ స్కూల్ ను తక్షణమే చర్యలు తీసుకుని వాటికి సంబంధించిన యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేసి స్కూలు సీజ్ చేసి విద్యార్థుల జీవితాలను కాపాడాలని వారి తల్లిదండ్రుల నుంచి వసూలు చేస్తున్న దోపిడీని ఆపాలని లేనిపక్షంలో ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని వారు హెచ్చరించారు..

## టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి సుబ్బారెడ్డిని కలిసిన అలేబాదు గ్రామస్తులు



విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి :- డిసెంబర్ 21 ప్యాపిలి మండలం అలెబాద్ గ్రామస్తులు గురువారం డోన్ పట్టణంలోని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మవరం సుబ్బారెడ్డి స్వగృహంలో ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ధర్మవరం సుబ్బారెడ్డి అలెబాద్ గ్రామస్తులతో గ్రామంలోని రాజకీయ పరిస్థితులపై చర్చించారు . త్వరలోనే సార్వత్రిక ఎన్నికలు జరగనుండటంతో టిడిపి కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. అదేవిధంగా గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకుడు సాంబశివుడు కు చెందిన గడ్డి వాము ప్రమాదవశాత్తు కాలిపోవడం విషయమై గ్రామస్తులను ఆరా తీశారు. త్వరలోనే అలెబాద్ గ్రామం లో పర్యటిస్తామని ఆయన తెలిపారు. సుబ్బారెడ్డిని కలిసిన వారిలో మూలింటి నాగన్న ,ఎం నారాయణ, ఆటో కిట్టు, టి వెంకటరాముడు, బి.గోపాల్, బాలగోపాల్, సంఘాల రాముడు, గుంటుపల్లి శివన్న, కే జయరాముడు, నల్లబోతుల కంబగిరి రాముడు, కే శ్రీరాములు, తెలుగు సుబ్బయ్య, బి శివన్న తదితరులు పాల్గొన్నారు.

## అద్దంకి సీటు..మా కొద్దు..

ఒంగోలు, డిసెంబర్ 21, ప్రకాశం జిల్లా అద్దంకి నియోజక వర్గంలో బలమైన అభ్యర్థిని దింపాలని భావించిన వైఎస్సార్సీపీ అధిష్టానం ఆ స్థానానికి శిద్దా రాఘవరావు కుమారుడి పేరును పరిశీలించింది. 2014లో దర్శి నుంచి పోటీ చేసి గెలిచిన శిద్దా రాఘవరావు ఆ తర్వాత మంత్రిగా కూడా పనిచేశారు. 2019 ఎన్నికల్లో ఓటమి పాలైన తర్వాత శిద్దా కుటుంబం కొన్నాళ్లు రాజకీయాలకు దూరంగా ఉన్నారు. ఆ తర్వాత మంత్రి బాలినేని ద్వారా వైసీపీలో చేరిపోయారు. దర్శి నుంచి శిద్దా రాఘవరావు కుమారుడు టిక్కెట్ ఆశిస్తున్నారు. దర్శిలో వైసీపీ తరపున మద్దిశెట్టి వేణుగోపాల్ ప్రస్తుతం ప్రాతినిధ్యం వహిస్తున్నారు. 2009, 2014,2019 ఎన్నికల్లో అద్దంకి నుంచి గొట్టి పాటి రవికుమార్ వరుసగా మూడుసార్లు గెలిచారు. 2009లో కాంగ్రెస్ పార్టీ నుంచి గెలిచిన గొట్టిపాటి రవికుమార్ 2014లో వైసీపీ నుంచి గెలిచారు. 2014లో గెలిచిన తర్వాత టీడీపీలో చేరిన 23 మంది ఎమ్మెల్యేల్లో గొట్టిపాటి కూడా ఉన్నారు. అయితే 2019లో వారిలో గొట్టి పాటి ఒక్కరే విజయం సాధించారు.గొట్టిపాటి వైసీపీని వీడిన తర్వాత అద్దంకిలో బలమైన అభ్యర్థిని నిలిపేందుకు నిలిపేందుకు వైసీపీ బలమైన అభ్యర్థి కోసం అన్వేషించింది. నాలుగు సార్లు ఎమ్మెల్యేగా పనిచేసిన బాచిన చెంచు గరటయ్యను 2019లో వైసీపీ అభ్యర్థిగా నిలిపింది. గరటయ్య1983, 85, 94,99లో టీడీపీ తరపున ఎమ్మెల్యేగా పనిచేశారు. 2019 ఎన్నికల్లో వైసీపీ తరపున పోటీ చేసిన గరటయ్యపై గొట్టిపాటి రవికుమార్ 12,991ఓట్ల ఆధిక్యాన్ని సాధించారు. 2019లో వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత అద్దంకి నియోజక వర్గానికి ఇన్ఛార్జిగా బాచిన చెంచు గరటయ్య కుమారుడు కృష్ణ చైతన్యకు బాధ్యతలు అప్పగించారు. కృష్ణ చైతన్యపై తీవ్ర స్థాయిలో వ్యతిరేకత రావడం, నియోజక వర్గంలో బలమైన గొట్టిపాటి రవికుమార్‌ను ఢీకొట్టే అవకాశాలు లేకపోవడంతో ప్రత్యామ్నయంపై వైసీపీ దృష్టి సారించింది. దీంతో మాజీ మంత్రి శిద్దా రాఘవరావు కుమారుడు శిద్దా సుధీర్‌ను బరిలోకి దింపాలని భావించింది. అద్దంకి నుంచి పోటీ చేస్తే ఓటమి తప్పదని గ్రహించిన శిద్దా కుటుంబం వైసీపీ ప్రతిపాదనను సున్నితంగా తిరస్కరించింది.దర్శిలో తప్ప తాము మరో చోట పోటీ చేయలేమని తేల్చి చెప్పింది. స్థాన బలం లేకుండా పోటీ చేసి ఓటమి మూటగట్టుకోవడం కంటే పోటీ నుంచి తప్పుకోవడం మేలని శిద్దా ఫ్యామిలీ భావించింది. 11నియోజక వర్గాలకు మార్పులు చేర్పులను ప్రకటిస్తున్న సమయంలో వారిని సంప్రదించినా పోటీకి విముఖత చూపినట్టు తెలుస్తోంది.

# 28న జిల్లా కలెక్టర్ కార్యాలయాల దగ్గర జరిగే దీక్షలను జయప్రదం చేయండి :-సీఐటీయూ

విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి :- డిసెంబర్ 21 గ్రామ రెవెన్యూ సహాయకుల సమస్యల పరిష్కారం కొరకు ఈనెల 28న జిల్లా కలెక్టర్ కార్యాలయాల దగ్గర జరిగే దీక్షలను జయప్రదం చేయాలని సిఐటియు పట్టణ కార్యదర్శి టి.శివరాం,మండల పట్టణ అధ్యక్షులు పి.రామాంజనేయులు,నక్కిశ్రీకాంత్,ప్యాపిలి మండల కార్యదర్శి చిన్నరెహమాన్, గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం అధ్యక్ష,కార్యదర్శులు రామచంద్రుడు,శివశంకర వరప్రసాద్ వీఆర్ఏలకు పిలుపునిచ్చారు. ఈ మేరకు గురువారం తహసిల్దార్ విద్యాసాగర్ కి వారి కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ రెవెన్యూ సహాయకులు రెవెన్యూ డిపార్ట్మెంట్లో క్రింది స్థాయిలో పనిచేస్తూ ప్రజలతో నిత్య సంబంధాలు కలిగి ఉన్నారని,డిపార్ట్మెంట్ ద్వారా ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రధాన పాత్ర పోషిస్తున్నారని, గ్రామాలలో నివాసం ఉంటూ అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటున్నారన్నారు. పేరుకు మాత్రమే పార్ట్ టైం ఉద్యోగులు అని వారు మాత్రం రాత్రి,పగలు తేడా లేకుండా కష్టపడి పని చేస్తున్నారన్నారు. ప్రస్తుతం జరుగుతున్న భూ సర్వేలో వీఆర్ఏలు కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. ప్రతిపక్ష నేతగా జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనే సమస్యలు పరిష్కరిస్తానని వీఆర్ఏలకు అనేక రకాలుగా వాగ్దానాలు చేశారని కానీ అధికారంలోకి వచ్చి నాలుగున్నర సంవత్సరాలు గడిచినా ఏ ఒక్క సమస్య పరిష్కరించకుండా మొండి చేయి చూపారని ఆవేదన వ్యక్తం చేశారు. నాలుగున్నర సంవత్సరాల నుండి అనేక రకాలుగా ఆందోళన



కార్యక్రమాలు చేసిన ప్రయోజనం లేదన్నారు. ఈనెల 28న రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కలెక్టర్ కార్యాలయాల దగ్గర నిరసన దీక్షలు జరుగుతున్నాయని, జనవరి 5న చలో విజయవాడ కార్యక్రమం జరుగుతుందని అప్పటికీ సమస్యలు పరిష్కారం కాకుంటే నిరవధిక సమ్మె తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శివశంకర నాయుడు,లక్ష్మణమూర్తి,మధు,రంగయ్య,ఉమాకాంతప్ప,రవికుమార్,గోపాల్,చంద్రశేఖర్ తదితర వీఆర్ఏలు పాల్గొన్నారు. డిమాండ్స్ :-వీఆర్ఏలకు తెలంగాణ రాష్ట్రం లాగా పే స్కేలు అమలు చేయాలి ఖాళీగా ఉన్న వీఆర్వో పోస్టులను వన్ టైం సెటిల్మెంట్ ద్వారా వీఆర్ఏలతో భర్తీ చేయాలి. ప్రభుత్వం ప్రకటించిన 500 డి ఏ ను 2018 నుండి వేతనంతో కూడిన డిఏగా కొనసాగించాలి, రికవరీ చేసిన అమౌంటును వీఆర్ఏల ఖాతాలకు జమ చేయాలి. నామినీలుగా పనిచేస్తున్న వారిని వీఆర్ఏలుగా రెగ్యులర్ చేయాలి. ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింప చేయాలిరీ సర్వేలో వీఆర్ఏలను సొంత గ్రామంలో కాకుండా ఇతర రెవెన్యూ గ్రామాలలో పనిచేయించకూడదుగ్రామ రెవెన్యూ సహాయకుల చేత అక్రమ డ్యూటీలు చేయించరాదు,వీఆర్ఏల సర్వీసు రూల్స్ ప్రకారం పని చేయించుకోవాలి,నైట్ వాచ్మెన్, అటెండర్ మొదలగు అదనపు పనులతో శ్రమ దోపిడీ చేయరాదు.

# చోరి కేసుల్లో ముగ్గురు నిందితుల అరెస్టు

ఆళ్లగడ్డ ప్రతినిధి డిసెంబర్ విభారె న్యూస్ :- ఆళ్లగడ్డ నియోజకవర్గం లోని దొర్నిపాడు మండలం వెంకటేశ్వర నగర్ లో మహిళ మెడలో గొలుసు, గుండుపాపలలోని మారెమ్మ గుడిలో జరిగిన రెండు చోరీ కేసుల్లో ముగ్గురు నిందితులను అరెస్టు చేసినట్లు డిఎస్పి వెంకటరామయ్య తెలిపారు. పట్టణంలోని రూరల్ సర్కిల్ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ మాట్లాడుతూ గురువారం ఉదయం 8 గంటల సమయంలో రాబడిన సమాచారం మేరకు పోలీస్ స్టేషన్ ఎస్ఐ తిరుపాల్, రాంబాబు రవి కానిస్టేబుల్లతో, హోంగార్డ్ హోలీ సహాయంతో ఆళ్లగడ్డ లోని ప్లైఓవర్ బ్రిడ్జి కింద ముగ్గురు నిందితులు రాజంపేట మండలనీ బోయిన పల్లె గ్రామానికి చెందిన నాగలూరు జానయ్య, గురునాథం వెంకటేష్, నంద్యాల మండలం అయ్యలూరు కు చెందిన ఎరుకలి రాముడు లను అరెస్టు చేసి వారి వద్ద నుండి దొర్నిపాడు పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన రెండు కేసులలో చోరి కాపాడిన సొమ్మును ( 500 గ్రాముల వెండి కిరీటం, 20 గ్రాముల వెండి కండ్లు కూరలు, రెండు చదల ఇత్తడి దీపాలు, ఐదు ఇత్తడి హారతి పెద్ద పల్లెరాలు, ఇత్తడిగంటలు, మూడు తులాల ఒక బంగారు తాళిబొట్టు చైన్) రికవరీ చేయడం జరిగిందన్నారు. నేరం చేయడానికి ఉపయోగించిన మోటార్ సైకిల్ ఏపీ 39 జేఈ 33 23 హీరో హెచ్ఎఫ్ డీలక్స్ మోటార్ సైకిల్ ను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. రికవరీ అయిన సొమ్ము 2.30 లక్షల వరకు ఉంటుందన్నారు. నిందితులను అరెస్టు చేయడంలో, చోరీ



కాబడిన సొమ్మును రికవరీ చేయడంలో ప్రధాన పాత్ర పోషించిన ఎస్సై తిరుపాలు, కానిస్టేబుళ్లు రాంబాబు రవి, హోంగార్డు వలి లకు రివార్డులు అందజేసి అభినందించారు. ఈ సమావేశంలో రూరల్ సీఐ హనుమంతు నాయక్ పాల్గొన్నారు.

# విజయవాడ వెస్ట్ కు ఆలీ పేరు...

విజయవాడ, డిసెంబర్ 21, తెలుగు కమెడియన్ అలీ అసెంబ్లీ సీటు కోసం తీవ్రంగానే ప్రయత్నం చేస్తున్నారు. పార్టీ నియోజకవర్గాల స్థాయిలో కాండిడేట్లను భారీగా మారుస్తుండటంతో అలీ కూడా తన అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. సిట్టింగ్ ఎమ్మెల్యేలందరికీ వరుసపెట్టి షాక్‌లు ఇస్తున్న వైఎస్సార్సీపీ మరిన్ని నియోజకవర్గాల్లో కాండిడేట్లను మార్చేందుకు సిద్ధమవుతోంది. మొత్తం మీద 65 స్థానాల్లో సిట్టింగులను మరో చోటకి మార్చడం కానీ.. పూర్తిగా టికెట్లను నిరాకరించడం కానీ చేయాలని ఇప్పటికే డిసైడ్ అయిపోయారు. చాలా చోట్ల కొత్త ఇన్‌చార్జులను కూడా ప్రకటించేశారు. దీంతో కొత్తగా పార్టీలో చేరిన వారు... ఇప్పటి వరకూ టికెట్ దక్కించుకోని వారంతా తమకు అవకాశం దక్కుతుందేమోనన్న ప్రయత్నాలు ముమ్మరం చేశారు. ఇప్పుడు వైఎస్సార్సీపీ అసెంబ్లీ స్థానాలకు పోటీ చేయాలని ఆశిస్తున్న వారిలో అలీ కూడా చేరారు. టాలీవుడ్ కమెడియన్ అలీ 2019 ఎన్నికలకు ముందు పార్టీలో చేరారు. అప్పటి నుంచే ఆయనకు ఏదో ఒక పదవి ఇవ్వబోతున్నట్లు ప్రచారం జరిగింది. రాజ్యసభ స్థానానికి పరిశీలిస్తున్నారని.. ఎమ్మెల్సీగా నామినేట్ చేస్తారని.. వక్ఫ్ బోర్డ్ ఛైర్మన్ పదవి అంటూ రకరకాలుగా ప్రచారాలు జరిగాయి. అయితే ఆయన్ను ఈ ఏడాది అక్టోబర్‌లో రాష్ట్ర ప్రభుత్వ ఎలక్ట్రానిక్ మీడియా సలహాదారు పదవిలో నియమించారు. పార్టీలో చేరినప్పటి నుంచి ఆయనకు 2024లో అసెంబ్లీ సీటు కేటాయిస్తారన్న ప్రచారం కూడా జరిగింది. అలీ తన కుమార్తె వివాహాన్ని గుంటూరుకు చెందిన వ్యక్తితో జరిపించారు. తన కుమార్తె వివాహాన్ని కూడా గుంటూరులో ఘనంగా నిర్వహించడంతో ఆయన గుంటూరు నుంచి పోటీ చేసే ఆలోచనలో ఉన్నారని ప్రచారం జరిగింది. గుంటూరు ఈస్ట్ సీట్లో ముస్లిం జనాభా ఎక్కువ. చాలా కాలంగా ఆ స్థానాన్ని రెండు పార్టీలు ముస్లింలకు ఇస్తూ వచ్చాయి. అలీ గుంటూరు ఈస్ట్ సీటును ఆశిస్తున్నారని.. ఆయనకు అక్కడ లేదా రాజమండ్రి రూరల్, అర్బన్ స్థానాల్లో ఒకచోట సీటు కేటాయించే అవకాశం ఉందని భావించారు. అయితే ఇప్పుడు మార్పులు చేర్పులలో విజయవాడ పశ్చిమానికి కూడా ఆయన పేరును పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. గుంటూరు ఈస్ట్ సీటును రెండు సార్లు అక్కడ నుంచి గెలిచిన ముస్తఫాకు లేదా ఆయన కుమార్తెకు కానీ ఇవ్వాలని జగన్ భావిస్తున్నారని.. విజయవాడ పశ్చిమ స్థానానికి అలీ పేరును పరిశీలిస్తున్నారని వైఎస్సార్సీపీలో ప్రచారం జరుగుతోంది. ప్రస్తుత విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే, మాజీమంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్‌కు అక్కడ నుంచి మళ్లీ టికెట్ ఇచ్చే అవకాశం లేదు. ఈ విషయాన్ని ఆయనకు కూడా చెపినట్లు సమాచారం. వెల్లంపల్లిని విజయవాడ సెంట్రల్‌కు మార్చాలన్న యోచన కూడా ఉంది. ప్రస్తుతం విజయవాడ సెంట్రల్ నుంచి మల్లాది విష్ణు ఉన్నారు. సెంట్రల్ నియోజకవర్గంలో బ్రాహ్మణ ఓటింగ్ ఎక్కువుగా ఉంది. ఆయన్ను కాదని అక్కడ వెల్లంపల్లికి ఇవ్వడం కూడా అనుమానమే. ఆ లెక్కన వెల్లంపల్లికి పూర్తిగా టికెట్ నిరాకరించే అవకాశం కూడా ఉంది. విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో ముస్లిం ఓట్ల సంఖ్య ఎక్కువుగా ఉంది. సీపీఐ నుంచి నాసర్‌వలీ ఎమ్మెల్యేగా గెలిచారు. తెలుగుదేశం కూడా నాగుల్ మీరాకు రెండు సార్లు టికెట్ ఇచ్చింది. వన్‌టౌన్ ప్రాంతంలో ముస్లిం జనాభా ఎక్కువుగా ఉండటంతో ప్రధాన పార్టీలు ముస్లిం అభ్యర్థికి ప్రాధాన్యం ఇస్తూ వచ్చాయి. వెల్లంపల్లిపై వ్యతిరేకత ఉన్నందున ఈసారికి కొత్త కాండిడేట్‌ను తేవాలని వైసీపీ అనుకుంటోంది. ఈ పరిస్థితిని అలీ వినియోగించుకుంటున్నారు. ముస్లింగా తనకున్న అనుకూలతతో పాటు.. టాలీవుడ్ నటుడిగా తనకున్న ఇమేజ్, ప్రజలందరికీ పరిచయం ఉన్న ఫేస్ కావడం అలీకి కలిసొచ్చే అవకాశం ఉంది. వైసీపీ కూడా ఈ విషయాన్ని సీరియస్‌గానే తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. అలీ ఇప్పటికికే నియోజకవర్గంలోని కొందరు నాయకులకు, పరిచయస్తులకు ఫోన్ చేసి పరిస్థితులపై వాకబు చేసినట్లు తెలుస్తోంది.

# తిరుమలలో చిరుత కలకలం

తిరుమల, డిసెంబర్ 21, తిరుమలలో మరోసారి చిరుత సంచారం కలకలం రేపుతుంది.. మొదటి ఘాట్ రోడ్డులో 35వ మలుపు దగ్గర ఉన్న శ్రీలక్ష్మి నరసింహస్వామి ఆలయ సమీపంలో రాత్రి 7గంటల 45 నిమిషాలకు చిరుత కనిపించింది. బైక్ వెళ్తున్న వారు చిరుత చూసి భయంతో కాసేపు వాహనం అక్కడే ఆపేశారు. వెంటనే టీటీడీ విజిలెన్స్ అధికారులకు సమాచారం ఇచ్చారు. వెంటనే అక్కడికి చేరుకున్న అటవీ శాఖ సిబ్బంది, విజిలెన్స్ అధికారులు... చిరుత సంచరిస్తున్న ప్రాంతాన్ని పరిశీలించారు. అక్కడ ట్రాప్ కెమెరాలను ఏర్పాటు చేశారు. చిరుత పాదముద్రలను సేకరించే పనిలో పడ్డారు. ఇటీవల నడక మార్గంలో, ఘాట్ రోడ్డులో చిరుత సంచారం పెద్దగా లేకపోవడంతో టీడీపీ. అటవీ శాఖ అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. కానీ నిన్న రాత్రి మళ్లీ చిరుత కనిపించడంతో టీటీడీ అధికారులు మరింత అప్రమత్తమయ్యారు. మరోవైపు.. చిరుత సంచారంతో శ్రీవారి భక్తులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. అలిపిరి కాలిబాట, శ్రీవారి మెట్టు మార్గం, ఘాట్ రోడ్డుల్లో చిరుత పులుల సంచారం టీటీడీని కలవర పెడుతోంది. తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) చరిత్రలో ఎన్నడూ లేని విధంగా కాలిబాట మార్గంలోని శ్రీ లక్ష్మి నరసింహస్వామి ఆలయం సమీపంలో ఓ బాలుడిపై చిరుత దాడి చేసి గాయపరిచిన ఘటన మరువక ముందే... ఆరేళ్ల బాలికపై దాడి చేసి చంపేసిన ఘటన తీవ్ర కలకలం రేపింది. దీంతో శ్రీవారి భక్తులు భయంతో వణికి పోయారు. కాలిబాట మార్గంలో తిరుమలకు వెళ్లాలంటేనే భయపడి పోయారు.. ఈ క్రమంలో భక్తుల భద్రత దృష్ట్యా టీటీడీ కాలిబాట మార్గంలో ఆంక్షలు విధించింది. మధ్యాహ్నం 2 గంటల వరకే చిన్నపిల్లల తల్లిదండ్రులను అనుమతించేలా చర్యలు చేపట్టింది. అంతేకాదు... భక్తులకు ఊతకర్ర ఇవ్వడం, ఏడో మైలు నుంచి గాలిగోపురం వరకు హైఅలెర్ట్ జోన్‌గా ప్రకటించింది. వంద మంది భక్తులను గుంపులు గుంపులుగా తిరుమలకు పంపించింది టీటీడీ. చిరుత సంచారిస్తున్న ప్రాంతాల్లో ట్రాప్ కెమెరాలను అమర్చి ఇప్పటి వరకూ ఐదు చిరుతలను అటవీ శాఖ అధికారులు బంధించారు. ఆ తర్వాత కూడా కాలిబాట మార్గంలో ట్రాప్ కెమెరాల్లో చిరుత జాడలను టీటీడీ, అటవీ శాఖ అధికారులు గమనిస్తూనే ఉన్నారు. అయితే... కొద్ది రోజులుగా కాలిబాట మార్గం, ఘాట్ రోడ్డుల్లో చిరుత జాడ కనిపించక పోవడంతో అటవీ శాఖ, టీటీడీ అధికారులు ఊపిరి పీల్చుకుంది. భక్తులు కూడా నిర్భయంగా కాలబాటన కొండెక్కుతున్నారు. కానీ.. ఇప్పుడు మరోసారి చిరుత కనిపించింది. దీంతో మరోసారి అలర్ట్ అయ్యారు అధికారులు. భక్తులను గుంపులు గుంపులుగా తిరుమలకు పంపుతున్నారు. వైకుంఠ ఏకాదశి పర్వదినం దగ్గర పడుతున్న సమయంలో తిరుమలకు భక్తుల తాకిడి అధికంగా ఉంటుంది. కాలిబాటన కొండెక్కే వాళ్లు సంఖ్య కూడా పెరుగుతుంది. ఈ క్రమంలో ఘాట్ రోడ్డులో చిరుత పులి సంచారం అటు భక్తులను, ఇటు టీటీడీని కలవర పెడుతో ంది. అయితే... టీటీడీ డీఎఫ్‌వో శ్రీనివాసులు చిరుత సంచారంపై స్పందిస్తూ.. తిరుమల ఘాట్ రోడ్డులో చిరుత సంచారం లేదని చెప్పారు. శ్రీలక్ష్మి నరసింహస్వామి ఆలయం



దగ్గర, గాలిగోపురం దగ్గర ఏర్పాటు చేసిన ట్రాప్ కెమెరాల్లో చిరుత జాడలు కనిపించలేదని తెలిపారు. చిరుత సంచారంపై అటవీ శాఖ నిఘా ఉందని... ఏడో మైలు నుంచి గాలిగోపురం వరకు భక్తులను గుంపులు గుంపులుగా తిరుమలకు అనుమతిస్తున్నామని చెప్పారు. భక్తులు భయపడాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు.

### వైయస్ జగన్ మోహన్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా సూర్యనారాయణ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు.



విభారె న్యూస్ డిసెంబర్ 21కర్నూలు (జిల్లా ప్రతినిధి).ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా శ్రీ సూర్యనారాయణ స్వామి దేవాలయంలో సూర్యనారాయణ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి కర్నూలు మున్సిపల్ కార్పోరేషన్ మేయర్, కర్నూలు పార్లమెంట్ జిల్లా ఆద్యక్ష్యులు బీ.వై రామయ్య కోపరేటివ్ బ్యాంకు చైర్మన్ ఎస్.వి. విజయ మనోహరి డిప్యూటీ మేయర్ సిద్ధారెడ్డి రేణుక స్థానిక కార్పొరేటర్ సంగాల సుదర్శన్ రెడ్డి కర్నూలు నగర అధ్యక్షురాలు సిత్రా సత్యనారాయణమ్మ కార్పొరేటర్ శ్వేతా రెడ్డి కార్పొరేటర్ విక్రమ్ సింహ రెడ్డి స్థానిక మున్సిపల్ కార్పోరేషన్ కార్పోరేటర్లు జిల్లా చైర్మన్లు వివిధ కార్పోరేషన్ల డైరెక్టర్లు వైఎస్ఆర్సిపి పార్టీ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల నాయకులు నాయకురాలు పాల్గొని శ్రీ సూర్యనారాయణస్వామి దేవాలయంలో సకల దేవతలకు భక్తి శ్రద్దలతొ పూజ కార్యక్రమాలు నిర్వహించడం జరిగినది. ముఖ్యమంత్రి వర్యులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి కుటుంబ సభ్యులు, ప్రజా ప్రతినిధులు పార్టీ నాయకులు అభిమానులు రాష్ట్రంలో ప్రజలందరు ఆయురారోగ్యాలతో సుక సంతోషాలతో ఉండాలి అని సకల దేవతల ఆశీర్వాదలు దివేనలు, రాష్ట్ర ప్రజలందరు సుఖ సంతోషాలతో ఉండాలని సకల దేవతలను భగవంతుని కోరుకున్నారు.ఈ కార్యక్రమం వైఎస్ఆర్సిపి బీసీ విభాగందేవపూజ ధనుంజయ్య ఆచారి చేతులమీదుగా కార్యక్రమం నిర్వహించడం జరిగినది.

## అంగన్వాడీ కి మద్దతు తెలిపిన ఆవాజ్ కమిటీ



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి డిసెంబర్ 21 - నంద్యాల పట్టణం లో గత పదిరోజులుగా నిరాహారదీక్షలు చేస్తున్న అంగన్వాడీ కార్యకర్తలకు గురువారంఆవాజ్ కమిటీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్ ఎ.బాబుల్లా తెలుగుదేశంపార్టీ నంద్యాల పార్లమెంట్ మైనారిటీ సెల్ ప్రదాన కార్యదర్శి ఎస్. మస్తాన్ బాబా మద్దతు తెలిపారు.వారు మాట్లాడుతూ అంగన్వాడి వర్కర్స్ వారి యొక్క వేతనాలను 26 వేలకు పెంచాలని మరి అదే విధంగా రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో ఆవాస్ కమిటీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్ ఎ. బాబుల్లామరియుతెలుగుదేశం పార్టీ నంద్యాల పార్లమెంట్ మైనార్టీ సెల్ప్రధాన కార్యదర్శి ఎస్ .మస్తాన్ బాబా తదితరులు ఉన్నారు.

## వైకుంఠ ఏకాదశి కి ముమ్మరంగా ఏర్పాట్లు

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి డిసెంబర్ 21 - ఈనెల 23 వతేదిన వైకుంఠ ఏకాదశి సందర్భంగా నంద్యాల సంజీవనగర్ కోదండరామాలయం లో ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు శ్రీ భగవత్ సేవా సమాజ్ సమితి అధ్యక్షులు సూరయ్య పేర్కొన్నారు. గురువారం కోదండ రామాలయం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముక్కోటి ఏకాదశి రోజున ఆలయంలో నిర్వహించు స్వామి వారి అభిషేకం కార్యక్రమంలో పాల్గొని తదుపరి ఉత్తర ద్వారం ద్వారా స్వామి వారిని దర్శించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించి స్వామి వారి కృపకు పాత్రులు కాగలరు అని కోరారు . భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాటు చేసామని తెలిపారు. అనంతరం వైకుంఠ ఏకాదశి ఉత్సవాల గోడ పత్రికలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ భగవత్ సేవా సమాజ్ అధ్యక్షులు సముద్రాల సూరయ్య. ప్రదాన కార్యదర్శి వంశ దార మదు సుదన్ రావు. కోశాధికారి మాఘం గురు ప్రసాద్. కార్యదర్శులు. దేవరశెట్టి శ్రీనివాసులు. తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి డిసెంబర్ 21 జననేత జగనన్న జన్మదినం రాష్ట్ర ప్రజలందరికీ ఒక పండుగ దినం అని ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని నంద్యాల పట్టణం స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో నంద్యాల శాసనసభ్యులు శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. జననేత జగనన్న జన్మదినం రాష్ట్ర ప్రజానికానికి ఒక పర్వదినం అన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ, ప్రజలందరికీ సంక్షేమ ఫలాలను, పారదర్శక పాలనను అందిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పది కాలాలపాటు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలోని ప్రతి పేదవాడి ఇంటికి సంక్షేమ ఫలాలను చేర్చిన ఘనత జగనన్నకు మాత్రమే దక్కుతుందన్నారు. రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించాలని. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఇషాక్ బాషా,రాష్ట్ర మార్క్ ఫెడ్ చైర్మన్ పిపి నాగిరెడ్డి,మున్సిపల్ చైర్మన్ మబ్బున్నిసా,రాష్ట్ర బెస్త సంగం డైరెక్టర్ చంద్ర శేఖర్,రాష్ట్ర



దృశ్య కళల డైరెక్టర్ సునీత అమృతరాజ్, కాజీ అబ్దుల్ కలాం.రామలింగారెడ్డి, ఆప్కో డైరెక్టర్ సుబ్బరాయుడు, మున్సిపల్ వైస్ చైర్మన్లు గంగి శెట్టి శ్రీధర్,పామ్ శవాలి,నంద్యాల పట్టణ అధ్యక్షులు పడకండ్ల సుబ్రహ్మణ్యం, పున్న శేషయ్య,జకీర్ హుషేన్ సాంస్కృతిక విభాగం జిల్లా అధ్యక్షులు టివి రమణ క్రిస్టియన్ మైనారిటీ జనరల్ సెక్రటరీ కారు రవికుమార్,మున్సిపల్ కౌన్సలర్స్,కోఆప్షన్ నెంబర్లు వార్డు ఇన్చార్జిలు వైసీపీ సీనియర్ నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

## సచివాలయ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన సీఎం పుట్టిన రోజు వేడుకలు





విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి డిసెంబర్ 21 - గ్రామ వార్డు ఎంప్లాయీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన సీఎం జగన్ మోహన్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలు. అలాగే డిసెంబర్ 21 ని గ్రామ వార్డు సచివాలయాల దినోత్సవం గా. గ్రామ వార్డు సచివాలయ ఎంప్లాయిస్ అసోసియేషన్ నంద్యాల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సచివాలయ యూనియన్ సిబ్బంది ఆనందోత్సవాల మధ్య నిర్వహించారుఈసందర్భంగాసీఎం చిత్రపటానికి పాలాభిషేకం మరియు కేక్ కట్టింగ్ చేశారు. యూనియన్ నాయకులు మాట్లాడుతూగ్రామవార్డు సచివాలయ ఏర్పాటు పై ప్రభుత్వానికి గల చిత్తశుద్ధినివివరిస్తూ కులమతవర్గ ప్రాంత బేధాభిప్రాయాలు చూడకుండా ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా పారదర్శకంగా కేవలం మూడు నెలలలో లక్ష ,34వేల ప్రభుత్వ ఉద్యోగాలను సృష్టించి పరీక్ష నిర్వహించి ఉద్యోగాలలో చేర్చారని అన్నారు . ఇటు వంటి వ్యవస్థ దేశంలో ఎక్కడా లేదని ఇటువంటి అవకాశంకల్పించినటువంటి జగన్మోహన్రెడ్డిగారికిజన్మదిన సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు ఈకార్యక్రమంలో రాష్ట్ర జాయింట్ సెక్రటరీ రవికుమార్, నంద్యాల జిల్లా ప్రెసిడెంట్ సంగుజయవర్ధన్రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ కోనంకి వెంకట సుధాకర్,జనరల్సెక్రటరీ మక్బూల్హుస్సేన్,వైస్ ప్రెసిడెంట్ గోపీనాథ్, జాయింట్ సెక్రటరీలైన సత్యనారాయణ, శివశంకర్, శ్రీను మహిళా సెక్రటరీజాస్మిన్ ఇతర సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మిగనూరు నియోజకవర్గం లో వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న సామాజిక సాధికార బస్సు యాత్ర వేదిక ఖరారు.



విభారె న్యూస్ డిసెంబర్ 21 ఎమ్మిగనూరు.ఎమ్మిగనూరు నియోజవర్గం22-12-2023 శుక్రవారంవేదిక స్థలం : బస్టాండ్ దగ్గరసమయం : 3:00 గంటలకు ఎమ్మిగనూరు పట్టణంలోని సామాజిక సాధికార బస్సు యాత్ర 22-12-2023 శుక్రవారం సాయంత్రం 3:00 గంటలకు ప్రారంభం అవుతుంది. సామజిక సధికార యాత్రలో వైస్సార్ పార్టీ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ రాష్ట్ర మంత్రివర్యులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, రాష్ట్ర ముఖ్య నాయకులు, పార్టీ పెద్దలు ముఖ్యఅతిథిగా హాజరవుతారు. కావున ఎమ్మిగనూరు నియోజవర్గ ప్రజలు వైఎస్ఆర్సిపి పార్టీ కౌన్సిలర్లు, సర్పంచులు, జెడ్పిటిసిలు, ఎంపిటిసిలు వివిధ కేడర్ నాయకులు అభిమానులు, నాయకులు కార్యకర్తలు, సచివాలయ, కన్వీనర్లు గృహసారధులు సోషల్ మీడియా వారియర్స్, ప్రతి ఒక్కరూ సామజిక సాధికార యాత్ర లో పాల్గొని విజయవంతం చేయాలని మనవి.

## గిరిజన శంఖారావం వాల్ పోస్టర్ ఆవిష్కరణలో బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి




విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి డిసెంబర్ 21 -వైయస్సార్సీపీ ప్రభుత్వం రాష్ట్రంలోని గిరిజనుల అభివృద్ధి ప్రభుత్వ ధ్యేయంగా పనిచేస్తుందని బనగానపల్లె శాసనసభ్యులు కాటసాని రామిరెడ్డి తెలిపారు.గురువారం బనగానపల్లె పట్టణంలోని ఎమ్మెల్యే స్వగృహంలో జనవరి 7న విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగే గిరిజన శంఖారావం వాల్ పోస్టర్లను గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ ఆధ్వర్యంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి రవి నాయక్, రాయలసీమ జిల్లాల ఇన్చార్జి రవీంద్ర నాయక్ తో కలిసి బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గిరిజనులు సంకటితమై ఐక్యమత్యంతో ఉంటే మరింత అభివృద్ధి చెందుతారన్నారు. నియోజకవర్గంలో గిరిజన ప్రాంతాలన్నీ పర్యటించి వారి స్థితిగతులను అడిగి తెలుసుకుని వెంటనే ప్రభుత్వ యంత్రాంగంతో సమస్యలు పరిష్కారం దిశగా ఈ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. జనవరి 7న జరిగే గిరిజన శంఖారావం భారీ సభకు బనగానపల్లె నియోజకవర్గం నుండి వేలాదిమంది గిరిజనులు తరలి వెళ్లేందుకు నా వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బనగానపల్లె జిపిఎస్ నాయకులు ఏరుకుల రామాంజి, ఎంపీపీ ఈశ్వర్ నాయక్, సక్రు నాయక్, విక్రమ్ నాయక్, రామచంద్రనాయక్ హనుమ నాయక్, వెంకటేష్ నాయక్, ప్రసాద్, వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

## గౌడ్స్ వారి పెళ్లికి హాజరైన కోట్ల



విభారె న్యూస్ డిసెంబర్ 21 ఎమ్మిగనూరు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వీరశైవ లింగాయిత్ బీసీ కార్పొరేషన్ చైర్మన్ వై. రుద్ర గౌడ్ సోదరుడు వై. పురుషోత్తమ గౌడ్ కుమార్తె వై. స్వాతి వెడ్స్ అభయ్ ల వివాహం గురువారం కర్ణాటక రాష్ట్రం, సింధునూరులో.. కమ్మవారి కళ్యాణ భవనము నందు ఘనంగా జరిగింది. ఈ వివాహ వేడుకలకు మాజీ కేంద్ర మంత్రివర్యులు, తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోట్ల వెంట సింధనూరు శాసనసభ్యులు హంపన గౌడ్,ఎమ్మిగనూరు మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ బూదూరు లక్ష్మీకాంతరెడ్డి, ఆరవీటి సుధాకర్ శెట్టి, మాజీ సింగిల్ విండో చైర్మన్ మల్కాపురం నాగిరెడ్డి, మల్లికార్జున గౌడ్, కదిరికోట ఆదెన్న, మాజీ జిల్లా వక్ఫ్ బోర్డు డైరెక్టర్ జి.అల్తాఫ్, మల్కాపురం పురుషోత్తమ రెడ్డి, ఎమ్మిగనూరు పట్టణ టిడిపి ముస్లిం మైనార్టీ నాయకులు గోరా భాష, జోహార్ అబ్బాస్, ఆఫ్గాన్ వలిభాష తదితరులు ఉన్నారు.

### 24 ఆదివారం రోజు హనుమద్ వ్రతం సందర్భంగా కార్యసిద్ధి ఆంజనేయ స్వామి వారికి ప్రత్యేక పూజలు.



విభారె న్యూస్ డిసెంబర్ 21 కర్నూలు (జిల్లా ప్రతినిధి). 24-12-2023 ఆదివారం ఉదయం 10 గంటలకు శ్రీ సూర్యనారాయణ స్వామి దేవాలయంలో శ్రీ కార్య సిద్ధి ఆంజనేయ స్వామి వారి సన్నిధిలో హనుమద్ వ్రతం నిర్వహించబడును. ఈ వ్రతాన్ని ఆచరించుట వలన సమస్త గ్రహదోషాలు శత్రు, రుణ, రోగ, బాధలు తొలగి,అన్యోన్య దాంపత్యం,కార్యజయం కలుగుతుంది. శ్రీ సీతా రామచంద్ర స్వామి అనుగ్రహం శ్రీ కార్యసిద్ధి ఆంజనేయ స్వామి వారి అనుగ్రహ సిద్ధి కలుగుతుంది...హనుమత్ వ్రత సంకల్పం 116-/ సామూహిక హనుమద్ వ్రతం 300-/ప్రధానంగా హనుమద్ వ్రతం 516-/సంప్రదించవలసిన నెంఅశోక్ కుమారాచార్యులు 9032577369 దేవాలయం ఫోన్ పే గూగుల్ పే నెంబరు:8896123777.

## తెలుగు పేటలో ముక్కోటి ఏకాదశి వేడుకలు

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి డిసెంబర్ 21 - శ్రీ శోభకృత నామ సంవత్సరం ధనుర్మాసం శుద్ధ ఏకాదశి శనివారము రోజు ముక్కోటి ఏకాదశి (వైకుంఠ ఏకాదశి) పురస్కరించుకుని నంద్యాల తెలుగు పేటలో వెలసిన శ్రీ మద్దిలేటి లక్ష్మి నరసింహస్వామి ఆలయంలో ఘనంగా నిర్వహించు చున్నారు. దేవస్థానం లో జరుగుతున్న కార్యక్రమాలు కమిటీ సభ్యులు ఈ విధంగా తెలియ జేసారు .తెల్లవారుజామున 4 గం..లకు ఉత్సవ మూర్తి శ్రీ లక్ష్మి నృసింహా స్వామి వారికి భక్తులచే సాముహిక కలిశాభిషేకం, పంచామృత అభిషేకం, మరియు స్నవన తిరుమంజనం నిర్వహించడం జరుగుతుందన్నారు .ముక్కోటి ఏకాదశి రోజున మూలమూర్తి శ్రీ మద్దులేటి లక్ష్మి నృసింహా స్వామి వారికి ప్రతేక అలంకరణ లో భక్తులకు దర్శనం ఉంటుందన్నారు .ఉదయం 5 గం..లకు ఉత్తర ద్వారం తెరవబడు తుందని ముక్కోటి ఏకాదశి పురష్కరించుకుని ఆలయంలోనీ ఉత్తర ద్వారం వద్ద స్వామి వారు గరుడ వాహనంపై ప్రత్యేక అలంకరణ లో భక్తులకు దర్శనం ఉంటుందని తెలిపారు . రోజున ఆలయంలో నిర్వ హించు స్వామి వారి అభిషే కం కార్యక్ర మంలో పాల్గొని తదుపరి ఉత్తర ద్వారం ద్వారా స్వామి వారిని దర్శించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించి స్వామి వారి కృపకు పాత్రులు కాగలరు అని కోరారు



EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2, OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY, 7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190